ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 23-8-2025 సంపుటి : 1 సంచిక :71 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

# ఆల్ అలర్ట్!

## కృష్ణా, గోదావరి వరద ప్రవాహాలపై సీఎం సమీక్షలు

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
కాకినాడ సమీపంలో గ్యాస్ లీక్ ఘటనపై ఆరా
ఢిల్లీ నుంచి సీఎస్, డీజీపీతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

కృష్ణా, గోదావరి నదులు భారీ వరదతో ఉప్పొంగుతుండటంతో అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్రమత్తం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన అక్కడి నుంచే సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు, వరదల పరిస్థితిపై సమీక్ష నిర్వహిం చారు. తాజా పరిస్థితులపై ఆరా తీశారు. రెండు నదులకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాల గురించి అధికారులు వివరించారు. కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో శ్రీశైలం నుంచి 5.20 లక్షలు, నాగార్జున సాగర్ నుంచి 4.32 లక్షలు, పులిచింతల నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. గోదావరిలోనూ భారీగానే వరద ప్రవాహాలు వస్తు న్నాయని, ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి 13,42,307 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోందని వివరించారు. గోదావరి వరదల కారణంగా పరి వాహక ప్రాంతంలోని లంక గ్రామాలు, పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపో. యాయని తెలియజేశారు. ఈ ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటిక ప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం ఆదే శించారు. సమస్య వచ్చిన తరువాత స్పందించటం కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందస్తు



సన్నద్ధతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. వరదలు, భారీ వర్షాలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు నిరంతరం కచ్చిత మైన సమాచారం ఇచ్చి, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా చూడాలని సూచించారు.



## అమరావతిని ఆపాలని చూస్తే... ప్రజలే ఛీ కొడతారు

### మంత్రి నారాయణ ఫైర్

అమరావతిని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారని మంత్రి నారాయణ మండిపడ్డారు. రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును ఇవాళ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా కావాలని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు ప్రవాహానికి 25 అడుగుల లోతు ఉండాలన్నారు. పూర్తిగా మట్టితో నిండిపోవడం వల్ల నీళ్లు వెనక్కి వచ్చాయని చెప్పారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు గండి కొట్టి నీటిని బయటకు పంపించారని వివరించారు. అమరావతిలో ఎంత వరద వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్స్ వాళ్ళు కాలువలు, రిజర్వాయర్లు డిజైన్ చేశారని తెలిపారు. ఒక కంపెనీ వాళ్లు తమ ఆఫీస్ కు వెళ్లేందుకు వాగు మీద రోడ్డు వేసేశారని పేర్కొన్నారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది.

## పార్లమెంట్లోకి అగంతకుడు

మరోసారి భద్రత వైఫల్యం
గోడ దూకి లోపలికి వెళ్లిన వ్యక్తి
అదుపులోకి తీసుకుని విచారిస్తున్న అధికారులు



దేశ పార్లమెంట్ వద్ద భద్రత వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఓ అగంతకుడు పార్లమెంట్ ఆవరణలోకి చొరబడ్డాడు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ఆ ప్రాంతంలో ఒక చొరబాటుదారుడు చెట్టు ఎక్కి, గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఇవాళ ఉదయం 6.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు భవన్ వైపు నుంచి గోడ దూకి కొత్త పార్లమెంట్ భవనానికి చెందిన గరుడ గేట్ వద్దకు చేరుకున్నాడని అధికారులు తెలిపారు. ఆ చొర బాటుదారుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకు న్నారు. ప్రస్తుతం అతడిని విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుస టిరోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన జరిగింది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం
గోదావరి వరద పరిస్థితిపై సమీక్ష

వరద ముప్పు ఉన్న గ్రామాల్లో అధికారులు ఎప్పటికప్పుడు అప్ర మత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గోదావరి వరద పరిస్థి తిని ఇవాళ ఆయన సమీక్షిం చారు. వరద ప్రభావిత ప్రాంతాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమగ్రంగా చర్చించారు. అవసరమైన చోట్ల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. సహాయక చర్యల్లో లోటు ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు. కలెక్టర్, ఎస్పీలు ప్రజల భద్రతకు ప్రాధాన్యం



ఇవ్వాలని, 24 గంటలూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశిం చారు. గోదావరి వరదల పరిస్థి తిపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.




## రమావతు మహేష్ నాయక్ కు ఘన సన్మానం.

చిలకలూరిపేట/ గాయత్రి వార్తలు ఆగష్టు-22.

పట్టణంలోని 38వ వార్డు నందు గల మాజీ కౌన్సిలర్ రమావతు సాలీబాయి కుమారుడు మహేష్ నాయక్ కు ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అమృత హెూటల్ నందు ఘనంగా సన్మానం చేయడం జరిగింబి. బాలకోటి నాయక్ బి. చిన్నా నాయక్, పాలపర్తి.శ్రీనివాసరావు, బి.శ్రీను నాయక్, రమావతు.రామస్వామి నాయక్, బి.అంజి బాబు నాయక్, పుట్టా.వెంకట బుల్లోడు, యం.వెంకటేష్ నాయక్, కొండ్రముట్ల.నాగేశ్వరరావు,ది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి లాపట్టాను పొందారు. అతి చిన్న వయస్సులోనే న్యాయవాద వృత్తిని ఎంచుకున్నందుకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలుపుతున్నామని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం కృషి చేయాలన్నారు. పేదలకు ఉచిత న్యాయ, సహాయ సహకారాలు అందిస్తూ, మంచి గుర్తింపునుతెచ్చుకోవాలని కొనియాడారు.ఎస్టి సామాజిక వర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. గంగమ్మ సుగాలి కాలని (జిడ్డు కాలని)ప్రజలకు మంచి గర్వకారణమని ఆకాంక్షించారు.



## శిక్షణా కార్యక్రమాల పేరుతో టీచర్ల సమయం వృథా చేయొద్దు

అమరావతి: తల్లికి వందనం పెండింగ్ దరఖాస్తులను ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆమోదించారు. విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన మంత్రి లోకేశ్.. తల్లికి వందనం పెండింగ్ నిధులు రూ.325 కోట్లు విడుదలకు ఆమోదం తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక నుంచి ఏటా డీఎస్సీ ప్రకటించి ఖాళీలు భర్తీ చేయనున్నట్టు తెలిపారు. శిక్షణా కార్యక్రమాల పేరుతో టీచర్ల సమయం వృథా చేయవద్దని సూచించారు. మెరుగైన ఫలితాలు వచ్చేలా చూసే బాధ్యత అధికారులు, టీచర్లదేనని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల విధానాలు స్టడీ చేసి ఉత్తమ ప్రీస్కూల్ పాలసీ సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో సైన్స్, స్పోర్ట్స్ ఫేర్‌లు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## రాజువై సైన్యాన్ని నడిపించు!

• నిన్ను చూసి ప్రతి క్షణం గర్విస్తున్నా..

### పవన్ బర్త్ డే విషెస్‌పై చిరంజీవి ఆసక్తికర ట్వీట్



మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజున సంద ర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే తన తమ్ముడు, ఏపీ డిప్యూటీ సీఎం విషెస్ చెప్పగా చెప్పగా అందుకు చిరంజీవి 'జన సైన్యాధ్యక్షుడికి విజయోస్తు.. తమ్ముడు కల్యాణ్..' అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు. 'ప్రేమతో పంపిన పుట్టిన రోజు శుభాకాంక్షలు అందాయి. ప్రతి మాట.. ప్రతి అక్షరం నా హృదయాన్ని తాకింది. అన్నయ్య గా నన్ను చూసి నువ్వెంత గర్విస్తు న్నావో.. ఓ తమ్ముడిగా నీ విజయా ల్ని, నీ పోరాటాన్ని నేను అంతగా ఆస్వాదిస్తు న్నాను. నీ కార్యదక్షత, పట్టుదల చూసి ప్రతి క్షణం గర్విస్తూనే ఉన్నా. నిన్ను నమ్మినవాళ్లకు ఏదో చేయాలన్న తపనే నీకు ఎప్పటికప్పుడు కొత్త శక్తిని ఇస్తుంది. నీ వెనుక కోట్లాదిమంది జ నసైనికులు ఉన్నారు. ఆ సైన్యాన్ని ఓ రాజువై నడిపించు. వాళ్ల ఆశలకు, కలలకు కొత్త శక్తినివ్వు. అన్నయ్యగా నా ఆశీర్వచనాలు ఎప్పుడూ నీతోనే ఉంటాయి' అంటూ రాసుకొచ్చారు. థాంక్యూ సీఎం గారు!

#### సీఎం రేవంత్‌కు థాంక్స్..

సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో నిన్న కార్మికశాఖ అదనపు కమిషనర్ గంగాధర్, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు, నిర్మాతలు, చలన చిత్ర వాణిజ్య మండలికి మధ్య సుదీర్ఘంగా చర్చలు ఫలించాయి. నేటి నుంచి తిరిగి షూటింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలోనే సీఎంకు కృతజ్ఞతలు చెబుతూ మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'ఎంతో జటిలమైన ఇండస్ట్రీ సమస్యను చాలా సామరస్యపూర్వకంగా ఇటు నిర్మాతలకు, అటు కార్మికులకు సమన్యాయం జరిగే విధంగా పరిష్కరించిన తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసు కొంటున్నా' అంటూ పేర్కొన్నారు.



# టెక్నాలజీని మంచి కోసం ఉపయోగించండి..

- సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..
- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..



**గాయత్రి వార్తలు, తిరుపతి**

తిరుపతిలో జరిగిన "సైబర్ సెక్యూరిటీ ఎథికల్ హ్యాకింగ్" వర్క్‌షాప్‌కు తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) చైర్మన్ శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులలో సైబర్ అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రసంగించిన డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ వర్చువల్ ప్రపంచంలో డేటా ప్రాముఖ్యత పెరుగుతున్న ఈ రోజుల్లో, సైబర్ హ్యాకింగ్ నుండి రక్షణ పొందడం అత్యంత కీలకమన్నారు. నేటి యువత సాంకేతికంగా ముందంజలో ఉండాలి. కేవలం ఉపయోగించడమే కాకుండా, సురక్షితంగా ఆ టెక్నాలజీని వినియోగించే నేర్పు అవసరమని స్పష్టం చేసారు. ఈ తరహా వర్క్‌షాపులు విద్యార్థులకు నూతన దిశను అందిస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఐటీ రంగ నిపుణులు అర్జున్,ప్రసాద్ రెడ్డి, అవినాష్, శ్యాం, రూప్ సాగర్, ధనుష్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, అశోక్ నగర్ వాసుల స్మశాన వాటిక ఆక్రమణ

**గాయత్రి వార్తలు, ఏర్పేడు మండలం :**



ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకుని, స్మశాన వాటిక స్థలాన్ని తిరిగి ఇప్పించాలని తహసీల్దార్ కి విన్నపం అందజేసిన గ్రామస్థులు గత అరవై, డెబ్బై సంవత్సరాలనుండి స్మశాన వాటికగా ఉన్న స్థలాన్ని కబ్జాకి యత్నం ప్రశ్నిస్తే, తిరిగి తమ మీద దౌర్జన్యం చేస్తున్నారని గ్రామస్థుల ఆవేదనఈ సమస్య ను పరిష్కరించాలని అధికారులను వేడుకుంటున్న అంబేద్కర్ నగర్ వాసులు

# రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ

**శ్రీకాళహస్తి, ఆగస్టు 22, గాయత్రి వార్తలు:**



పద్మ విభూషణ్,కేంద్ర మాజీ మంత్రి, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు శ్రీకాళహస్తిలో ఘనంగా జరిగాయి,ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి తమ సినీ జీవితంతో పాటు, చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదాన శిబిరాలు,నేత్రాలయాలు, వైద్య సహాయం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు,ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి, జనసేన పార్టీ కార్యకర్తలు, మెగా ఫ్యాన్స్ అభిమాన సంఘం సభ్యులు, స్థానికులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ మెగా ఫ్యాన్స్ అభిమాన సంఘం అధ్యక్షుడు మాధవ మహేష్,ఆసుపత్రి కమిటీ సభ్యులు కుమార్,గరికపాటి రమేష్ బాబు జనసేన పార్టీ నాయకులు విజయ్ కుమార్,ఈర్ల చిరంజీవి,రాఘవ,మోహన్, బంక శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, ఆగస్టు 22, గాయత్రి వార్తలు :**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులుపి వి న్ మాధవ్ ప్రకటించారు.ఈ కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ ను ఉపాధ్యక్షులుగా ప్రకటించారు,ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యకర్త, కోలా ఆనంద్ వీరాభిమాని అయినా బంక శివప్రసాద్ వారి స్వగృహంలో కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు పి వి న్ మాధవ్ కి, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ కి , కేంద్ర నాయకులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు.నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన నాతోటి రాష్ట్ర పదాధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి పార్టీలో తనకు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రకటించడంతో బాధ్యత మరింత పెరిగిందని, పార్టీ ఎదుగుదలకు మరింత కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధి చెందే విధంగా, రానున్న ఎన్నికలలో బిజెపి పార్టీ నాయకులు ఘన విజయం సాధించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

# రాధాకృష్ణన్.. దేశానికి , ఉపరాష్ట్రపతి పదవికి గౌరవం తెస్తారు: సీఎం చంద్రబాబు

సీపీ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి కుర్చీకి ప్రతిష్ట పెంచుతారని.. అలాంటి వ్యక్తికి మద్దతు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తనకు రాజకీయాలు ముఖ్యం కాదని, తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు నుంచి ఎన్డీఏ కూటమితో పొత్తులో ఉందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ(శుక్రవారం) ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కలిసి సీపీ రాధాకృష్ణన్‌ను ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశాయని క్లారిటీ ఇచ్చారు. రాధాకృష్ణన్‌తో ఎప్పటి నుంచో తనకు పరిచయం ఉందని గుర్తుచేసుకున్నారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి తన మద్దతును తెలియజేశానని పేర్కొన్నారు. దేశంలో గౌరవించ దగ్గ వ్యక్తి, అత్యున్నత స్థానానికి మంచి అభ్యర్థి, దేశానికి గౌరవం తీసుకొస్తారని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు.

సీపీ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి కుర్చీకి ప్రతిష్ట పెంచుతారని.. అలాంటి వ్యక్తికి మద్దతు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు. తనకు రాజకీయాలు ముఖ్యం కాదని, తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు నుంచి ఎన్డీఏ కూటమితో పొత్తులో ఉందని ఉద్ఘాటించారు. ఒకసారి ఎన్డీఏ అభ్యర్థి పెట్టిన తర్వాత ఓడిపోతామనే తెలిసి ఇండియా కూటమి మళ్లీ అభ్యర్థిని పెట్టడం ఎందుకు? అని ప్రశ్నించారు సీఎం చంద్రబాబు.

గెలిచే అవకాశం లేకపోయినా అభ్యర్థిని పెట్టి ఇండియా కూటమి రాజకీయం చేస్తోందని విమర్శించారు. ఎన్డీఏలో ఉన్నపుడు ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తామని ప్రశ్నించారు. గతంలో పీవీ నరసింహారావుకు నాటి సందర్భంలో తెలుగువారు అనే ఉద్దేశంతో కాంగ్రెస్‌లో ఉన్న తెలుగుదేశం మద్దతు తెలిపిందని స్పష్టం చేశారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ఎన్డీఏ కూటములేనని.. అలాంటి సందర్భంలో మద్దతు ఆశించడం , మాట్లాడటం సరికాదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రమావతు మహేష్ నాయక్ కు ఘన సన్మానం.

**మొదటి పేజీ తరువాయి**

పట్టణంలోని 38వ వార్డు నందు గల మాజీ కౌన్సిలర్ రమావతు సాలీబాయి కుమారుడు మహేష్ నాయక్ కు ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అమృత హోటల్ నందు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి లాపట్టాను పొందారు. అతి చిన్న వయస్సులోనే న్యాయవాద వృత్తిని ఎంచుకున్నందుకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలుపుతున్నామని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం కృషి చేయాలన్నారు. పేదలకు ఉచిత న్యాయ,



సహాయ సహకారాలు అందిస్తూ, మంచి గుర్తింపునుతెచ్చుకోవాలని కొనియాడారు. ఎస్టీ సామాజిక వర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. గంగమ్మ సుగాలి కాలని (జిడ్డు కాలని)ప్రజలకు మంచి గర్వకారణమని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వి.కోటా నాయక్, బి. బాలకోటి నాయక్ బి. చిన్నా నాయక్, పాలపర్తి.శ్రీనివాసరావు, బి.శ్రీను నాయక్, రమావతు.రామస్వామి నాయక్, బి.అంజి బాబు నాయక్, పుట్టా.వెంకట బుల్లోడు, యం.వెంకటేష్ నాయక్, కొంద్రముట్ల.నాగేశ్వరరావు, చెన్నకేశవుల.రాంబాబు, ఆర్.మోహన్ నాయక్, ఆర్.సిద్ద నాయక్, ఆర్.శ్రవణ్ నాయక్, మేఘావతు.మంత్రు నాయక్, డి.భవాని నాయక్, ఆర్.దుర్గాప్రసాద్,నాయక్,ఆర్.రవి నాయక్,వి.కృష్ణా నాయక్,నేలం.యేసు రాజు,వి.శివుడు నాయక్ తో పాటు పలువురు కాలనీ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షన్ల తొలగింపు అపోహ మాత్రమే

- డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

**గాయత్రి వార్తలు, శ్రీకాళహస్తి:**

గత వైసిపి ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికేట్లతో దివ్యాంగుల పెన్షన్లు పొందిన వారిపై విచారణ జరుగుతోంది తప్ప,పెన్షన్లు తొలగింపు అనేది అపోహ మాత్రమే అని తెలుగుదేశం పార్టీ,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు వివరించారు.

ప్రభుత్వం అర్హుల పెన్షన్లు తొలగిస్తోందని గత కొన్ని రోజులుగా గగ్గోలు పెడుతున్న వైసీపీ పార్టీ నేతల ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవాలేనని కొట్టిపడేశారు.

గత వైసిపి ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికేట్లతో దివ్యాంగుల పెన్షన్ పొందిన 80 వేల మందికి మాత్రమే నోటీసులు ఇచ్చి విచారిస్తున్నారని, తగిన సర్టిఫికేట్ చూపిస్తే తిరిగి పెన్షన్ పంపిణీ చేయబడుతుందని తెలిపారు. అర్హులకు మాత్రమే పెన్షన్ ఇవ్వాలనేది కూటమి ప్రభుత్వం ఉద్దేశం అని తెలిపారు.



చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల వ్యవధిలో ఒక్క పెన్షన్ కూడా తొలగించలేదని, ప్రస్తుతం 65 లక్షల మందికి పెన్షన్లు అందిస్తోందని వెల్లడించారు.గత కొన్ని రోజులుగా 4 లక్షల 50 వేలు పెన్షన్లను తొలగించారంటూ వైసీపీ తీవ్ర ఆరోపణలు చేస్తూ,తమకు పుట్టుకతో వచ్చిన అబద్దపు ప్రచార కళతో ప్రజలలో గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు.9 నెలల నుంచి పెన్షన్ వెరిఫికేషన్ ప్రాసెస్ జరుగుతోందని, 7 లక్షల 95 వేల మంది పెన్షన్ వెరిఫికేషన్ ఇప్పటికే పూర్తయినట్లు పేర్కొన్నారు.హెల్త్ పెన్షన్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అధికారులు తనిఖీ చేస్తారని చెప్పారు.20 వేల మంది డిసేబుల్ లిస్టులో పడిపోయారని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ వృద్ధాప్య పెన్షన్‌లోకి కన్వర్ట్ చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం సింగిల్ విండో ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు మణి,మురళీ నాయుడు,గాజుల భగత్,గంగనపల్లి రమేష్, సులేమాన్,డి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దగుమాటి క్రిష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకే..!

**గాయత్రి వార్తలు: కావలి**

హత్య రాజకీయాలకి పాల్పడుతున్న కావలి మాజీ ఎమ్మెల్యే...!

ఎమ్మెల్యే కృష్ణారెడ్డికి మద్దతుగా మేము సైతం అంటూ...!9. వ మైలు సెంటర్ లో కదం తొక్కిన మహిళలు,టిడిపి శ్రేణులు,గ్రామస్తులు ..!మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని వెంటనే అరెస్టు చేయాలి...!టిడిపి నాయకులు డిమాండ్..కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకే కావలిలో హత్య రాజకీయాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని జలదంకి మండల మాజీ టిడిపి నాయకులు డిమాండ్ చేశారు.. కావలి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పై హత్యాయత్నానికి నిరసనగా జలదంకి మండలం 9వ మైలు సెంటర్లో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి దిష్టిబొమ్మతో భారీ





శవయాత్ర చేసి దహనం చేశారు..కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కి చెందిన అన్నవరం క్వారీలో మాజీ ఎమ్మెల్యే కొంతమందిని రౌడీలను తీసుకువచ్చి తన అనుచరుల తో డ్రోన్ కెమెరా ద్వారా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆచూకీ తెలుసుకొని హత్య చేయించాలనుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. ఈ హత్య ప్రయత్నం చేసిన ప్రధాన సూత్రధారైన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## శ్రీ కాళహస్తి నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్యకు సత్కారం

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**

శ్రీకాళహస్తి నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా సేవలందిస్తున్న ఈశ్వరయ్య గారిని స్టేట్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు అయిన ఎస్.ఆర్. రెడ్డి, రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ మరియు రిటైర్డ్ హైస్కూల్ టీచర్, కౌన్సిల్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా కౌన్సిల్ అధ్యక్షులు ఎస్.ఆర్. రెడ్డి మాట్లాడుతూ "ఈశ్వరయ్య గారు శ్రీకాళహస్తి నారాయణ పాఠశాల బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విద్యార్థుల భవిష్యత్తుపై విశేష శ్రద్ధ చూపుతున్నారు. ప్రతి విద్యార్థిని తన స్వంత పిల్లలవలే చూసుకుంటూ, విద్యా నాణ్యతను పెంపొందించేందుకు తల్లిదండ్రులతో సమన్వయం కలిగి పనిచేస్తున్నారని మరియు పిల్లల పట్ల చూపుతున్న ప్రేమ, తల్లిదండ్రుల పట్ల ప్రదర్శించే గౌరవం, మర్యాద ఆయనలోని సద్గుణాలను ప్రతిబింబిస్తున్నాయన్నారు. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సానుకూల అభిప్రాయాల సేకరణ ఆధారంగా 'బెస్ట్ ప్రిన్సిపాల్' అవార్డు అందించడం గర్వకారణం" ఉందని కొనియాడారు.



# లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలి.... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

- పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి
- ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి
- పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

గాయత్రి వార్తలు:
లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.
కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శుక్రవారం పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ....ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ప్రస్తుతం మొదటి విడతలో 125 సభ్యులకు 2 పశువులు చొప్పున పాడి పశువులు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. పాడి పశువుల కొనుగోలు కోసం కొనుగోలు కమిటి లబ్ధిదారులతో కలిసి వెళ్ళాలని, అక్కడ 2 నుంచి 3 రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నందున వసతి కోసం ముందస్తు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాడి పశువులు ఎక్కడి నుండి కొనుగోలు చేస్తాం, ఎంతకు కొనుగోలు చేస్తాం, రవాణా కు అయ్యే ఖర్చు, భీమా వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారులకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాలని, దీనికి అనుగుణంగా పాడి పశువుల కొనుగోలు ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. జిల్లాలో ఉన్న వాతావరణం కు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చ. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.




కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని, కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావును వ్యవసాయ క్షేత్రంలో ముచ్చటించిన ప్రెస్ క్లబ్

ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా "ప్రెస్ క్లబ్" తిరుమలాపాలెం"



గాయత్రి వార్తలు:
తిరుమలాయపాలెం మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాముల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనతో ముఖాముఖి సమావేశం నిర్వహించగా, పలు రాజకీయ, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చాయి. రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తన రాజకీయ జీవితంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నానని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి తనను ఎంతో ఆదరించారని తెలిపారు. "వారి ఆశీర్వాదం నాకు ఎప్పటికీ మరిచిపోలేనిది. వారికి జీవితాంతం నేను రుణపడి ఉంటాను. ఇకపై జీవితకాలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కొనసాగుతాను" అని ఆయన స్పష్టం చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడుతూ రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని, ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తోందని అన్నారు. త్వరలోనే కీలక నిర్ణయాలు వెలువడతాయని తెలిపారు. రైతుల కోసం పంట సబ్సిడీలు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లు, పేదల కోసం ఇళ్లు, గిడ్డంగుల విస్తరణ వంటి పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఘనమైనవే అవుతాయి. రైతు, కూలి, పేద, మధ్యతరగతి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటాం. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజీ ఉండదు" అని రాయల నాగేశ్వరరావు ధృడంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా తిరుమలయపాలెం. అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి పప్పుల శ్రీను, పోలే పొంగు నాగరాజు, ఉబ్బాని సుందర్ రావు, ప్రచార కార్యదర్శి గుజ్జా రామకృష్ణ, ఎటెల్లి నాగరాజు కనకరాజు, గాదరి బాబు మేకల నాగరాజు (ఆదాబ్ హైదరాబాద్) వెంకట్, కామల్ల వీరయ్య, సురేష్ గాదరి వెంకన్న, కూరపాటి ఉపేందర్ గండమళ్ళ ఉపేందర్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్రూం ఇళ్ల సమస్యలను పరిష్కరించాలి....

- సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్....

గాయత్రి వార్తలు:
మండల కేంద్రంలోని డబుల్ బెడ్రూం ఇండ్లలో నివసిస్తున్న ప్రజల పరిస్థితి దారుణంగా ఉందని, వెంటనే ఆ ప్రాంతంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. అనంతరం వారు డబుల్ బెడ్ రూమ్ బాధితులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి క్యాంప్ కార్యాలయంకు కూతవేటు దూరంలో ఉన్న



డబుల్ బెడ్ రూమ్ ప్రజలను పట్టించుకోవడం ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తుందని విమర్శించారు. వర్షం వస్తే సీసీ రోడ్లు లేక, సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీటితో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదని ఆరోపించారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఉన్నప్పటికీ నిరంతరం వాటర్ సరఫరా కావడం లేదని ,వారానికి ఒక్కసారి మాత్రమే నీటి సరఫరా అవుతుందని చెప్పారు. రాత్రి వేళల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు వెళ్లాలంటే సరిగ్గా వీధిలైట్లు కూడా లేవని,వీధిలైట్లు సరిగ్గా లేక ఇండ్లలోకి పాములు, తేళు ,, ఇతర కీటకాలు ఇళ్లల్లోకి వచ్చి ఈ పరిస్థితుల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆగ్రహించారు. డబల్ బెడ్ రూమ్ లో సమస్యలను పరిష్కారం అయ్యేవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కమిటీ సభ్యులు గోపి వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి నెల్లూరి వెంగళరావు, గ్రామ నాయకులు మీసాల వెంకటేశ్వర్లు, కొక్కిరేణి వెంకన్న, నలగాటి బాలయ్య,చావా వెంకటేశ్వర్లు, మందా నాగేశ్వరరావు, కొక్కిరేణి గురవయ్య, వేము రమేష్, సోషల్ మీడియా ఇంచార్జీ కార్తీక్, డబల్ బెడ్ రూమ్ బాధితులు పాల్గొన్నారు.

# సుబ్లేడు గ్రామంలో షోయబుల్లాఖాన్ 77వ వర్ధంతి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది

గాయత్రి వార్తలు:




సుబ్లేడు గ్రామంలో సుబ్లేడు మండల సాధన సమితి ఆధ్వర్యంలో షోయబుల్లాఖాను 77వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . ఈ సందర్భంగా మండల సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే స్వయబుల్లాఖాన్కు ఒక చరిత్ర ఉందని నైజాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి హిందూ పత్రిక ద్వారా నైజాము ఆగడాలను ఎండగట్టిన పత్రిక యోధుడు సోయాబుల్లాఖానని అలాంటి చరిత్రకారుడు గ్రామంలో జన్మించటము మన అందరి అదృష్టం అని ఈ సందర్భంగా కొనియాడారు అదేవిధంగా ఆయన స్ఫూర్తితోనే రాబోయే కాలంలో అన్యాయానికి అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతూ యువత ముందుకు రావాలని ఒక మంచి సమాజాన్ని నిర్మించుకోవటానికి అందరూ భాగస్వామ్యం కావాలని మహానుభావుల యొక్క జీవిత చరిత్రను చదువుకొని వారు అడుగుజాడల్లో నడుస్తూ కుటుంబానికి సమాజానికి మంచి పౌరులుగా గుర్తింపు పొందుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని మహానుభావుల వర్ధంతిలో జయంతులు ఘనంగా నిర్మించుకొని వారి సేవలను కొనియాడుతూ ముందుకు పోవాలని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి అధ్యక్షులు భూక్య వీరన్న సాధన సమితి ప్రధాన కార్యదర్శి వసపొంగు వీరన్న గండమల్ల సుందరు పోలేపంగు బాలరాజు కంచెం వీరన్న గుంజ ఎలమంద వెంకటేశ్వర్లు ఎల్ఐసి సత్యం మెట్టు ఆంజనేయులు తాళ్ల మల్లయ్య సత్యనారాయణ మెట్టు మధు భూక్య సతీష్ గంధసిరి శ్రీను మోటమర్రి లింగయ్య తదితరులు పాల్గొని జయప్రదం చేశారు సత్యనారాయణ మరియు గ్రామ పెద్దలు రామసాయం నరేష్ రెడ్డి మాజీ సర్పంచి మందడి ఇజ్రాయిల్ సుమన్ రెడ్డి కే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐయుకేఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

## రాష్ట్ర నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు

గాయత్రి వార్తలు:
భూమిని నమ్ముకున్న వాడు ఎన్నటికీ చెడిపోడు అనేది పాతకాలపు నమ్మకంగా మారిపోయింది. గ్రామాలలో ఉంటూ భూమి పైనే ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బ్రతకటం ఒక శాపంగా పరిణమిస్తున్న రోజులు దాపురించాయి. రైతు సంక్షేమమే ధ్యేయంగా వారి అభ్యున్నతికి ఏమి చేయడానికైనా వెనకాడమని పాలక పార్టీలు, ప్రభుత్వాలు, నాయకులు ఎంత చెబుతున్నా రైతులకు చేత నిచ్చేందుకు ఎన్నో కార్యక్రమాలు పథకాలు చేపడుతున్నామని చెబుతున్న రైతాంగ పరిస్థితుల్లో ఏమాత్రం మెరుగుదల కనపడకపోవడం బాధాకరమైన విషయం అని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ 25, 26, ఆగస్టు 2025న మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రైతు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు శుక్రవారం నాడు తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో రాయల వెంకటనారాయణ భవనంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చులు ప్రతిపాదికన అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు (ఎం ఎస్ పి) నిర్ణయించాలని, ఎం ఎస్ పి కి చట్టబద్ధత కల్పించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) తో కలిసి పని చేస్తున్నదని రైతు వ్యతిరేక మూడు నా చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2020లో సంవత్సరం పైగా ఢిల్లీలో ఎస్కేఎం ఆధ్వర్యంలో చరిత్రకమైన పోరాటం జరిగిందని. ఆ సందర్భంగా 1300 మంది రైతులు చనిపోయారని. పోరాట ఫలితాలు ప్రభుత్వం ఆ మూడు చట్టాలను రద్దు చేసుకున్నప్పటికీ, కార్పొరేట్ అనుకూల మైకంలో ఉన్న మోడీ ప్రభుత్వం మరో రూపంలో జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం తీసుకొచ్చిందని దీనికి వ్యతిరేకంగా కూడా కలిసి పోరాడుతుందని నాగేశ్వరరావు అన్నారు. ఈ బహిరంగ సభకు కేచ్చల రంగారెడ్డి, మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు. ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య. ఏఐయుకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్. మహాసభలకు ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్. కేజీ రామచందర్. ఏఐయుకేఎస్ జాతీయ కన్వీనర్ విమల్ త్రివేది. టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ. ప్రముఖ అడ్వకేట్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు కామ్రేడ్ టీ దామోదర్ రావు. ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం కృష్ణ.




ఏఐయుకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాము. టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం అన్వేష్. రామచందర్. శ్రీ వెంకటేష్ తదితరులు పాల్గొంటారు. సభానంతరం అరుణోదయ కళాకారులచే కళారూపాలు ఉంటాయి రైతాంగం అంతా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు రేపాకుల శివలింగం. జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. సోమనపల్లి వెంకటేశ్వర్లు. పులుగుజ్జు వెంకటస్వామి. ఆరంపల్ల వెంకన్న. బానోత్ శంకర్. వడ్లమూడి వెంకయ్య. మీగడ సత్యం. నామ శ్రీను. గోపయ్య. బోసు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి కేంద్రం సంకల్పం అవగాహన

గాయత్రి వార్తలు:
భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి శ్రేష్ఠ పాఠశాలల అభివృద్ధి కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలల్లో శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు. ప్రత్యేక అతిథిగా హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ వాణిజ్య మండలి ఉపాధ్యక్షులు బి.రాజు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు సాంకేతిక జ్ఞానం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్నింటిలోనూ సమానంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. విజ్ఞానశాస్త్రం, డిజిటల్ విద్య, సమాచార సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ముందంజలో ఉండాలని ప్రోత్సహించారు. విద్యార్థులు తమ ప్రతిభను వినియోగించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, కేంద్రం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, ప్రాజెక్టు ప్రయోగశాలలు, విద్యా గదులు, డిజిటల్ బోర్డులు, విజ్ఞానశాస్త్ర ప్రయోగశాలలు ఏర్పడనున్నాయని వివరించారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా, నాణ్యమైన విద్య అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని పాఠశాలల్లో ఇప్పటికే ఆదర్శ ప్రాజెక్టులు ప్రారంభమైనట్లు పేర్కొంటూ, త్వరలోనే మరిన్ని పాఠశాలలు ఆధునిక స్మార్ట్ పాఠశాలలుగా మారనున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.
10



# నానో యూరియాతో బహుళ ప్రయోజనం..


ఏవో రామడుగు వాణి.......

గాయత్రి వార్తలు:
నానో యూరియాతో రైతులు బహుళ ప్రయోజనం చేకూరుతుందని కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి తెలిపారు. శుక్రవారం చేగొమ్మ గ్రామంలో రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులకు నానో యూరియా యొక్క ప్రయోజనాలను వివరించారు. 500 మిల్లీల నానో యూరియా ఒక బస్తా యూరియా తో సమానమని చెప్పారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాతో ఖర్చు తక్కువ అవుతుందని, నేరుగా ఆకుల పైన పిచికారి చేయడం వల్ల నత్రజని వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చుని , వాతావరణ నీటి కాలుష్యం, భూమి కాలుష్యాన్ని కూడా నానో యూరియా వాడడం వల్ల తగ్గించవచ్చుని సూచించారు. అనంతరం రామాచారి అనే రైతు ప్రత్తి వ్యవసాయ క్షేత్రంలో నానో యూరియా,నానో డిఏపి పిచికారి చేసిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ , రైతులు పాల్గొన్నారు.

# గోవాలో చిరు బర్త్‌డే వేడుకలు
# కేక్ కట్‌చేసి తినిపించిన చెర్రీ

## మిరెప్పటికీ మా హీరో అంటూ వీడియో షేర్


మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా ఆయన తన కుటుంబంతో కలిసి గోవాలో వేడుకలు జరుపుకున్నారు. బర్త్‌డే వేడుకలు ఎంతో ఘనంగా, సంతోషంగా జరుగుతున్నాయి. అభిమానులు, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా చిరుకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్‌లు చేస్తున్నారు. ఈ సందర్భంగా చిరు తనయుడు మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ తన తండ్రికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ ఎమోషనల్ వీడియోను షేర్ చేశాడు. వీడియోలో చరణ్ తండ్రికి కేక్ తినిపిస్తూ, చిరు పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరూ ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు. చిరంజీవి కూడా చరణ్‌కు కేక్ తినిపిస్తూ కుమారుడిపై తనకున్న ప్రేమని తెలియజేశారు. అయితే రామ్ చరణ్ తన తండ్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పెట్టిన పోస్ట్ అందరిని టచ్ చేసింది. 'ఇది కేవలం మీ పుట్టినరోజు మాత్రమే కాదు నాన్న... ఇది మీ లాంటి గొప్ప వ్యక్తికి జరుపుతున్న గొప్ప సంబరమూ! నా హీరో, నా గైడ్, నా ప్రేరణ మీరు. నా ప్రతి విజయం, నేను మోసే విలువలు అన్నీ మీ నుంచే వచ్చాయి. 70 ఏళ్ల వయసులో కూడా మీరు మా హృదయంలో యువకుడిగా ఉండి, మాకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మీరు



ఆనందంగా, ఆరోగ్యంగా మరెన్నో సంవత్సరాలు ఉండాలని ప్రార్థిస్తున్నాను. ఎవరైనా కోరుకునే ఉత్తమ తండ్రిగా ఉన్నందుకు ధన్యవాదాలు నాన్న అంటూ రామ్ చరణ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ పోస్ట్ క్షణాల్లోనే వైరల్‌గా మారింది. మెగా అభిమానులు ఈ వీడియోను పెద్దఎత్తున షేర్ చేస్తూ హ్యాష్‌ట్యాగ్‌లతో సోషల్ మీడియాని షేక్ చేస్తున్నారు.

# మన శంకర వరప్రసాద్ టైటిల్ ఖరారు
# వెంకటేశ్ వాయిస్‌తో విడుదల

మెగా157 । మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి - అనిల్ రావిపూడి సినిమా -టైటిల్, గ్లింప్స్ ఎట్టకేలకి విడుదలైంది.చిరంజీవి -అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా -టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు అనే -టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే -టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ -టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో అందించడం స్పెషల్ హైలైట్. చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈ ప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం



అంతా ఇంతా కాదు. చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరిపోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా 2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్ - వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్-టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి. చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది. ఈ చిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఇక ఈ రోజు సాయంత్రం చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటు-ంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.

# సైన్యానికి రాజువై నడిపించు పవన్‌కు చిరు ఆశిస్సులు



ఖనీకు తమ్ముడిగా పుట్టడం నా అదృష్టమంటూ చిరంజీవికి పవన్ విషెస్ చెప్పగా.. నీకు అన్నయ్యని అయినందుకు ఎంతో ఆనందంగా ఉందని చిరు అన్నారు. మెగాస్టార్ చిరంజీవి నేడు 70వ పుట్టినరోజు చేసుకుంటు-న్నారు. ఈసందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో పవన్ ఆయనకు విషెస్ చెప్పారు. ఆ శుభాకాంక్షలకు చిరంజీవి స్పందిస్తూ ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ్ముడికి ప్రేమతో ఓ నోట్ విడుదల చేశారు. తమ్ముడు కల్యాణ్.. ప్రేమతో నీవు పంపిన పుట్టినరోజు శుభాకాంక్షలు అందాయి. అందులోని ప్రతి మాట.. ప్రతి అక్షరం నా హృదయాన్ని తాకింది. నన్ను చూసి నువ్వెంత (శూశ ఔశశా) గర్విస్తున్నావో.. నీ విజయాల్ని, నీ పోరాటాన్ని నేనూ అంతగా ఆస్వాదిస్తున్నాను. నీ కార్యదీక్ష, పట్టుదల చూసి ప్రతి క్షణం గర్వపడుతూనే ఉన్నా. నిన్ను నమ్మినవాళ్లకు ఏదో చేయాలన్న తపనే నీకు ఎప్పటికప్పుడు కొత్త శక్తిని ఇస్తుంది. ఈ రోజు నీ వెనక కోట్లాదిమంది జన సైనికులు ఉన్నారు. ఆ సైన్యాన్ని ఓ రాజువై నడిపించు. వాళ్ల ఆశలకు, కలలకు కొత్త శక్తినివ్వు. అభిమానుల ఆశీర్వాదం, ప్రేమ నీకు మెండుగా లభిస్తూనే ఉండాలి. ఓ అన్నయ్యగా నా ఆశీర్వచనాలు ఎప్పుడూ నీకు ఉంటాయి. నీ ప్రతి అడుగులోనూ విజయం నిన్ను వరించాలని ఆ భగవంతుడ్ని కోరుకుంటు-న్నాను' అంటూ అరుదైన ఫొటోలను షేర్ చేశారు.




# బాస్ పండగకు వస్తున్నాడు

## చిరు సినిమాపై అనిల్ రావిపూడి

'మన శంకరవరప్రసాద్‌గారు'లో వీఎఫ్ఎక్స్ చాలా తక్కువ వాడామని అనిల్ రావిపూడి చెప్పారు. చిన్నప్పటినుంచి చిరంజీవి సినిమాలు చూస్తూ పెరిగానన్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ నటిస్తున్న చిత్రానికి 'మన శంకరవరప్రసాద్‌గారు' అనే -టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ టైటిల్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో అనిల్ మాట్లాడుతూ చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని తెలిపారు. ఈ గ్లింప్స్‌తో సినిమా ఎలా ఉండనుందో అని హింట్ ఇచ్చాను. నేను చిన్నప్పటినుంచి చిరంజీవి సినిమాలు చూస్తూ పెరిగాను. నాకు ఆయన నటించిన రౌడీ అల్లుడు, గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు సినిమాలు చాలా ఇష్టం. ఈ మాట ఎన్నోసార్లు చెప్పాను. మీరందరూ చిరంజీవిని ఎలా చూడాలనుకుంటున్నారో దానికి రెండింతలు 'మన శంకరవరప్రసాద్‌గారు'లో చూస్తారు. పాటలు, వినోదం అన్నీ అద్భుతంగా వచ్చాయి. ఆయన అసలు పేరు శివశంకర వరప్రసాద్‌ను కాస్త మార్చి 'మన శంకరవరప్రసాద్‌గారు' అని పెట్టాం. -టైటిల్ గ్లింప్స్ వీడియోకు వాయిస్ ఓవర్ ఇచ్చినందుకు వెంకటేశ్‌కు థాంక్స్. ప్రస్తుతానికి ఆయన వాయిస్ మాత్రమే విన్నారు. త్వరలోనే ఆయన సినిమాలో ఎంట్రీ-ఇవ్వనున్నారు. చిరంజీవి- వెంకటేశ్ కాంబో ఎలా ఉంటుందో ఈసారి సంక్రాంతికి సర్‌ప్రైజ్‌తో చూస్తారు. ఆ సర్‌ప్రైజ్‌లు అన్నీ ఒక్కొక్కటిగా రివీల్ చేస్తాం అన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన చిరంజీవికి ధన్యవాదాలు. ఆయన పాట, ఆట, మ్యానరిజమ్స్, ఫైట్స్, లుక్స్‌ను అభిమానించని వారు, అనుకరించని వారు ఎవరూ ఉండరు. ఎక్కడో ఒకచోట ఆయనని అనుకరిస్తూనే ఉంటారు. కచ్చితంగా ఈ సినిమా మీ అంచనాలను అందుకుంటుంది. ఇందులో ఆయన కనిపించిన లుక్ ఒరిజినల్. వీఎఫ్ఎక్స్ చాలా తక్కువ వాడాం. 5 శాతం వీఎఫ్ఎక్స్ కూడా లేవు. చిరంజీవి ఈ లుక్ కోసం ఎంతో కష్టపడ్డారు. అది నా అదృష్టం. బాస్ పండగకు వస్తున్నాడు..' అని అనిల్ రావిపూడి తెలిపారు.

# బాలయ్య ఎనర్జీకి ఫిదా అవ్వాల్సిందే
# అఖండ-2 విలన్ ఆది పినిశెట్టి




నందమూరి బాలకృష్ణను చూసినవాళ్లెవరైనా ఆయన ఎనర్జీకి ఫిదా అయిపోవాల్సిందే. తాజాగా టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలయ్యతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవంగా మిగిలిందని చెబుతూ, బాలకృష్ణ గారు ఒక వ్యక్తి కాదు... ఓ శక్తి. ఆయన ఒరిజినల్ గా స్క్రీన్ మీద కనిపించేలా నిజ జీవితంలోనూ పవర్ హౌస్ లాంటి వ్యక్తిత్వం కలవారు అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. తెలుగులో మోస్ట్ అవైటెడ్ మూవీగా వస్తున్న అఖండ 2 కోసం బాలయ్య-బోయపాటి శ్రీను మళ్లీ కలిశారు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన ఆయన, బాలయ్య గారి పనితీరు, కష్టపడే తత్వం చాలా మందికి స్ఫూర్తిదాయకం. స్క్రీన్ పైనా, ఆఫ్ స్క్రీన్ పైనా ఆయన ఎనర్జీ అసాధారణం అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వ శైలిపై ఆది ప్రశంసలు కురిపిస్తూ, ఆయన డైరెక్షన్‌లో ఓ మ్యాజిక్ ఉంటుంది. బాలయ్య-బోయపాటి కాంబినేషన్ అంటేనే ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఉంటాయి. అలాంటి సినిమా లో నాకూ ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు. గతంలోనూ బోయపాటి దర్శకత్వంలో పనిచేసిన అనుభవం ఉందని, ఈ సారి మరింత బలమైన పాత్ర దక్కిందని వెల్లడించారు ఆది. తనకు విలన్ పాత్రల్లో నటించడంపై ఉన్న ఆసక్తిని వెల్లడించిన ఆది, విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి పరిమితులు ఉండవు. అవి నటనకు విశేషమైన అవకాశాలు కలిగిస్తాయి. మంచివాడు కాదు, చెడ్డవాడు కాదు, మిడిల్‌లో ఉండే పాత్రలే ఎక్కువ బలాన్నిస్తాయి. అందుకే విలన్ పాత్రలు నాకు ఎక్కువ ఇష్టంగా ఉంటాయి అని అన్నారు. ఇక అఖండ 2 సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేయాలని మొదట భావించగా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం వల్ల సినిమా వాయిదా పడే అవకాశం ఉందని ఫిలింనగర్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు.



# ఒక్కో అడుగూ వేసుకుంటూ

మరికొద్ది రోజుల్లో 'తేరే ఇష్క్ మే' చిత్రంతో ప్రేమికుడి కోసం పోరాటం చేసే ప్రియురాలిగా తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది బాలీవుడ్ తార కృతి సనన్. ప్రస్తుతం ఇది ముగింపు దశలో ఉండగానే.. మరో ప్రాజెక్టు కోసం సిద్ధమవుతోందీ భామ. కొన్ని రోజులుగా 'కాక్‌టెయిల్ 2'లో షాహిద్ కపూర్, రష్మికతో కలిసి కృతి కనిపించనున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ విషయాన్ని ధృవీకరిస్తూ.. ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది కృతి. "ఒక్కొక్క అడుగు వేసుకుంటూ ఇక్కడికి చేరుకున్నాన"నే అర్థం వచ్చేలా ఓ వ్యాఖ్యను జోడించింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొంది మంచి హిట్‌ను అందుకున్న 'కాక్‌టెయిల్'కు సీక్వెల్ ఇది. హోమి అదజానియా దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో ఇది సెట్స్ పైకి వెళ్లనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.

# పరదాగా సాగిన...పరదా మూవీ

చాలా రోజుల తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన మరో నాయికా ప్రధానమైన చిత్రం 'పరదా' . కమర్షియల్ సినిమాల్లో సగటు- హీరోయిన్‌గా, పక్కింటి అమ్మాయిగానే కనిపించిన అనుపమ పరమేశ్వరన్ ఇందులో ప్రధాన పాత్రధారి. యువ దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.పడతి అనే ఓ కల్పితమైన ఊరు నేపథ్యంలో సాగే కథ ఇది. అక్కడ ప్రతి యువతీ పరదా కప్పుకొనే తిరగాలనేది ఆచారం. పరదా తీసినట్టు-రుజువైతే మాత్రం గ్రామ దేవత జ్వాలమ్మ ముందు ఆత్మార్పణ చేసుకోవాల్సి ఉంటుంది. అనాదిగా వస్తున్న ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఊరి యువతి సుబ్బు (అనుపమ పరమేశ్వరన్) ఊహించని రీతిలో చిక్కుల్లో పడుతుంది. పరదా లేని ఆమె ఫొటో బయటకి రావడమే అందుకు కారణం. తాను ఆచారాన్ని తప్పలేదని వేడుకున్నా... ఆత్మార్పణ చేసుకోవాల్సిందే అని ఊరి ప్రజలు తీర్మానం చేస్తారు. ఒక పక్క తాను మనసిచ్చిన రాజేశ్ (రాగ్ మయూర్)తో నిశ్చితార్థానికి సిద్ధం అవుతుండగానే ఇదంతా జరుగుతుంది. ఆచారం ప్రకారం ప్రాణాలైనా వదలాలి, లేదంటే తప్పు చేయలేదనైనా నిరూపించుకోవాలని కోరతారు ఊరి ప్రజలు. దాంతో సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకోవడం కోసం ధర్మశాలకి పయనం కావాల్సి వస్తుంది. ఆ ప్రయాణం ఎలా సాగింది? తనకి తోడుగా నిలిచిన రత్న (సంగీ), అమిష్ట (దర్శన రాజేంద్రన్) ఎవరు? ఇంతకీ పరదా లేని సుబ్బు ఫొటో ఎలా బయటికొచ్చింది? పడతి అనే ఊరు అనుసరిస్తున్న కఠినమైన ఆ కట్టుబాటు- వెనక చరిత్ర ఏమిటి?సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకుందా లేదా అన్నకథలో సాగిందీ సినిమా. అప్పుడప్పుడూ కొత్త కథలు అరుదుగా వస్తుంటాయి. చాలా రోజుల తర్వాత తెలుగు తెరపైకి వచ్చిన ఓ కొత్త కథ... 'పరదా'. హీరో, హీరోయిన్, కమర్షియాలిటీ-... తరహా లెక్కల్ని పట్టించుకోకుండా చేసిన ఓ సాహసోపేతమైన ప్రయత్నం. ముగ్గురు మహిళల స్నేహాల్ని, ఒకరి సమస్య కోసం ముగ్గురూ కలిసి చేసిన స్వేచ్ఛా విహారాన్ని అందంగా, ఆలోచన రేకెత్తించేలా ఆవిష్కరిస్తుంది. దైనందిన జీవితాల నుంచి బయటికొచ్చి చేసిన ఆ ప్రయాణం వాళ్లకు ఏం నేర్పింది?వాళ్లలో ఎలాంటి మార్పుని తీసుకొచ్చింది? సమాజం ముందు ఎలాంటి ప్రశ్నల్ని లేవనెత్తిందన్నది ఇందులో కీలకం. లింగ సమానత్వం అంశాన్ని ఓ కొత్త కోణంలో ఆవిష్కరించిదీ చిత్రం. సమానత్వం అంశం ఎప్పుడు ప్రస్తావనకి వచ్చినా అవతలి వాళ్లవైపు వేళ్లు వెళుతుంటాయి. కానీ, ఈ సినిమా అందుకు భిన్నమైన విషయాల్నీ ప్రస్తావించింది. మనుషుల్లో మార్పుని, ఆ అవసరాన్ని సూచిస్తుంది. అయితే, చెబుతున్న కథ కొత్తదైనా... పాతదైనా తెరపై ఎంత ఆసక్తికరంగా సాగిందన్నదే కీలకం. సన్నివేశాలన్నీ ఒక విహారయాత్ర డాక్యుమెంటేషన్‌లా అనిపిస్తుంది తప్ప, కథ కథనాలు ఏమాత్రం ఆసక్తిని రేకెత్తించవు.




ముగింపుతోపాటు- పతాక సన్నివేశాలు ఆకట్టు-కుంటాయి. సుబ్బు పాత్రలో ఒదిగిపోయింది అనుపమ పరమేశ్వరన్. ప్రతి సినిమాలోనూ తన కళ్లతోనే భావాలు పలికించే ఆమె ఈ సినిమాలో ఎక్కువభాగం సన్నివేశాల్లో పరదా కప్పుకొనే కనిపిస్తూ ఉంటుంది.